



# బైబిల్ కథలు

## 1









< $1 Series
Rent / Print

ఎమ్బీయస్ ప్రసాద్

# బైబిల్ కథలు

1

## ఎమ్బీయస్ ప్రసాద్

ఎమ్బీయస్ ప్రచురణలు
హైదరాబాద్

నెల అద్దెకు - రూ॥ 15 లు॥
ప్రింట్‌ఔట్ తీసుకోవడానికి రూ॥ 40 లు॥

# మనవి

గ్రేట్ ఆంధ్రా డాట్‌కామ్‌లో నేను "ఎమ్బీయస్ కబుర్లు" అనే శీర్షిక నిర్వహిస్తూ వుంటాను. నా ఆర్టికల్స్ తాలూకు ఆర్కయివ్స్ వెతుక్కోవడం కాస్త కష్టమైన పనే ! అందువలన నేను వాటిని గ్రేట్ ఆంధ్రా డాట్‌కామ్ సౌజన్యంతో ఈ-బుక్స్‌గా అందించబోతున్నాను. ఇవి పిడియఫ్ ఫార్మాట్‌లో ఈ బుక్స్‌లో లభిస్తాయి. పిడిఎఫ్ కాబట్టి ప్రింటవుట్ తీసుకోవడం కూడా సులభం.

నేను నిర్వహించిన 'బైబిల్ కథలు' శీర్షికలోని కొన్ని వ్యాసాలను ఈ పుస్తకంలో వెలువరిస్తున్నాను. ఇది మొదటి భాగం. హిందూ మతగ్రంథాల గురించి మనకు బాగానే తెలుసు. పత్రికలలో కథలు కథలుగా రాస్తారు, టీవీల్లో వాటి గురించి ప్రవచనాలు చెప్తూ వుంటారు.

కానీ మనలో చాలామందికి యితర మతాల పురాణాల గురించి బొత్తిగా తెలియదు. అందువలన బైబిలు గురించి రాయడం మొదలుపెడుతున్నాను. ఎందుకంటే రామాయణ భారతాల్లాగే యిది కూడా మంచీ-చెడూ కలిసిన మనుష్యుల కథ. ఈర్ష్య, అసూయ, కామం, నమ్మకద్రోహం, ద్వేషం, ధిక్కారం ఎటువంటి అనర్థాలు తెచ్చిపెడతాయో చెప్పే గాథ.

నేను రాస్తున్నది మతప్రచారం కోసం కాదు. అందుకే మామూలు భాషలో, అతి వేగంగా, క్లుప్తంగా కథ మాత్రం చెపుతూ పోయాను. స్తోత్రాలు, ధర్మసూత్రాలు అవీ వదిలేశాను. ఈ రాయడంలో ఏవైనా తప్పులు దొర్లితే (పేర్ల విషయంలో ఎలాగూ దొర్లి వుంటాయి) ఎవరైనా సూచిస్తే సవరించుకుంటానని మనవి. ఈ పుస్తకంలో ఎందరివో చిత్రాలు వాడుకున్నాను. ఆ యా చిత్రకారులందరికీ ధన్యవాదాలు, నమోవాకాలు.

ఇది ఎంతవరకు మీకు నచ్చిందో తెలియబరచండి. తక్కినవి కూడా అందుబాటులోకి తెస్తాను.

భవదీయుడు

**ఎమ్బీయస్ ప్రసాద్**

mbsprasad@gmail.com

*జనవరి 01, 2012*

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 01 | జ్ఞానఫలం - శాపఫలం | 05 |
| 02 | కన్నకొడుకే నైవేద్యం | 16 |
| 03 | దేవుడితో కుస్తీ | 24 |
| 04 | బానిసల వలస | 35 |
| 05 | నాయకుడికి తప్పని నిందలు | 47 |
| 06 | బుద్ధి చెప్పిన గాడిద | 55 |
| 07 | కొమ్ముబూరాలతో కోట భగ్నం | 65 |
| 08 | బలానికి మూలం శిరోజాలే | 76 |

# జ్ఞానఫలం - శాపఫలం

బైబిల్ అంటే క్రైస్తవులది అనుకుంటాం. కానీ అది యూదులది కూడా. యూదుల బైబిల్ అంటే ఓల్డ్ టెస్ట్‌మెంట్ మాత్రమే. దానికి న్యూ టెస్ట్‌మెంట్ చేరిస్తే క్రైస్తవుల బైబిల్ అవుతుంది. జీసస్ క్రైస్ట్ గురించి, ఆయన మహిమల గురించి ఆయన శిష్యులు రాసినది న్యూ టెస్ట్‌మెంట్. (కొత్త నిబంధనల గ్రంథం అని తెలుగులో అంటారు).

ఓల్డ్ టెస్ట్‌మెంట్‌లో భూమి పుట్టుక, మానవజాతి ఆవిర్భావం, ఎదుగుదల యిత్యాది అనేక కథలు వుంటాయి. వీటిలో కొన్ని ముస్లిములకు కూడా ఆమోదయోగ్యం. వాటిల్లో మెస్సయ్య (ఉద్ధారకుడు) అనే ఆయన రాబోతాడని చెప్పడం జరుగుతుంది. యూదుగా పుట్టిన జీసస్ క్రైస్తు తనే ఆ మెస్సయ్యను అన్నాడు. ఔను అన్నవాళ్లు క్రైస్తవులు అయ్యారు, కాదు అన్నవాళ్లు యూదులుగానే వున్నారు. అందుకని వాళ్లు న్యూ టెస్ట్‌మెంట్‌ను గణించరు. జీసస్‌ను పట్టించుకోరు.

మన హిందూ గ్రంథాలతో పోల్చి చెప్పాలంటే దశావతారాలలో కల్కి అవతారం మన లెక్క ప్రకారం యింకా రాలేదు. కలియుగం చివర్లో రావాలి. అయితే ఈ లోపునే ఒకాయన వచ్చి "నేనే కల్కి" అంటున్నారు. మనం ఆయనను మహావిష్ణువు పదో అవతారంగా గుర్తించడం లేదు. కాని ఆయన శిష్యులు అలాగే భావిస్తున్నారు.

కాలక్రమేణా వారి సంఖ్య పెరిగిపోయిందనుకోండి, వాళ్లు విష్ణుపురాణానికి అనుబంధంగా ఒక చాప్టర్ రాసేసి, విష్ణువు తన పదవ అవతారంలో ఫలానా చోట పుట్టి చిత్తూరు జిల్లాలో ఓ బంగారు మందిరం కట్టి, వాళ్లబ్బాయి సినిమాలు తీసి... యిలా రాసుకుని పోతారన్నమాట. అది నమ్మేవాళ్లు కొత్త హిందువులవుతారు. మనమంతా పాత హిందువులుగా మిగిలిపోతాం.

ఇప్పుడు మన కథ ఓల్డ్ టెస్టిమెంట్ దగ్గర మొదలుపెడదాం. ఇది యూదులకు, క్రైస్తవులకీ యిద్దరికీ ఆమోదయోగ్యమైన భాగం. బైబిల్ అన్ని చోట్లా ఫ్రీగా దొరుకుతూంటే మళ్లీ నువ్వు రాయాలా? అని అడక్కండి. (విశ్వనాథ వారు రామాయణ కల్పవృక్షం రాస్తూ "మరల రామాయణ మదియేల నన్న.." పద్యం గుర్తుకు తెచ్చుకోండి) తెలుగు బైబిల్ పుస్తకాలు నేనూ చదివాను. అదో రకమైన ధోరణిలో రాస్తారు వాళ్లు.

ఇంగ్లీషులో కూడా కాస్త గందరగోళంగానే వుంటుంది, అర్థమయ్యీ కానట్టు. 1982 ప్రాంతంలో 'బైబిల్ ఇన్ ఎవ్రీ డే యింగ్లీషు' అనే వెర్షన్ చదివి సంతోషించాను. తర్వాత రీడర్స్ డైజస్టు వాళ్లది యింకా బాగుంది. అలాటివి దగ్గర పెట్టుకుని రాస్తున్నాను. మతానికి సంబంధించిన విషయం కదాని గంభీరంగా రాయడం ఏమీ వుండదు. మామూలు శైలిలోనే రాసుకుని పోతాను.

బైబిల్‌లో మొదటి అధ్యాయం జెనెసిస్ (ఆవిర్భావం). బైబిల్ పదాలు బాగా తెలుసుకుంటే మంచి ఇంగ్లీషు పలుకుబడి కూడా వస్తుంది. ఇంగ్లీషులో అనేక సామెతలు, పదబంధాలూ బైబిల్ లోనివే. 'కేన్ అండ్ ఏబెల్" అనే టైటిల్ ఒక ఇంగ్లీషు నవలకి వుందనుకోండి. (ఉంది) మనం అది చదివి ఓహో అని వూరుకుంటాం. కానీ బైబిల్ చదివినవాడికి అర్థవుతుంది అది యిద్దరు అన్నదమ్ముల మధ్య పోట్లాట అని. మనకైతే "సుందోపసుందులు" అని టైటిల్ పెడితే వెంటనే ఆ భావం స్ఫురిస్తుంది.

"చూసి రమ్మంటే కాల్చి వచ్చాడు" అని ఎవరైనా అన్నారనుకోండి. రామాయణం చదివినవాళ్లం కాబట్టి హనుమంతుడు చేసిన చేష్ట గుర్తుకు వస్తుంది. చదవనివాడికి చెప్తే "ఏం కాల్చాడు? సిగరెట్టా? ఎందుకు కాల్చాడు?" అని అడుగుతాడు. అందువలన బైబిల్ పదాలు మనకు యితరత్రా కూడా వుపయోగపడతాయి. అలాగ జెనెసిస్ అనే పదం కూడా మనం ఎన్నోసార్లు వాడకంలో చూస్తాం. ఏదైనా సమస్యకు మూలకారణం గురించి చెప్పేటప్పుడు యీ పదం వాడతాం.

మనం ఏదైనా గందరగోళ పరిస్థితికి కృత్యాద్యవస్థ అనే పదం వాడతాం. కృతి, ఆది, అవస్థ అనే పదాలు కలిసి వున్నాయి దాంట్లో. అంటే కృతయుగంలో సృష్టికి ముందు అంతా గందరగోళంగా వుంటుంది కదా, ఎక్కణ్నుంచి మొదలు పెట్టాలో తెలియదు, అడుగు ముందుకు ఎలా పడుతుందో తెలియదు. కథ రాసేటప్పుడు మొదట ఈ కృత్యాద్యవస్థ తప్పదు. ఎందుకంటే వి ఆర్ క్రియేటింగ్ సమ్‌థింగ్ ఔటాఫ్ నథింగ్. బైబిల్‌లోని దేవుడు కూడా ఇలాగే శూన్యం నుంచి స్వర్గాన్ని, భూమిని సృష్టించాడు. ఆ క్రమం బెట్టిదనిన –

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=567**